జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శనివారం 13 12 2025
సంపుటి 1 సంచిక 22
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



## 1960 : తెలుగు సినిమా కథానాయకుడు దగ్గుబాటి వెంకటేష్ జననం

చరిత్రలో ఈ రోజు



1048 : ఒక పర్షియన్ 'తజకి' ముస్లిం, బహుముఖ ప్రజ్ఞాశాలి అల్ బెరూని మరణం
1952 : దక్షిణ భారతీయ నటీమణి లక్ష్మి జననం.
1968 : నాసా అంతరిక్షనౌక అపోలో 8లో ప్రయాణించిన వ్యోమగాములు చంద్రుడి కక్ష్యలో ప్రవేశించి ఆ ఘనత సాధించిన తొలి మానవులుగా చరిత్ర పుటలకెక్కారు.
1989 : అమెరికా గాయకురాలు, పాటల రచయిత టేలర్ స్విఫ్ట్ జననం.
1994 : భారతీయ కమ్యూనిస్టు నేత, మాజీ భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి సోదరుడు నీలం రాజశేఖరరెడ్డి మరణం (జ.1918).

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్

- దేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు .
- 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీ లక్ష్యంతో..
- 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు .
- సమ్మిట్ విజయంతో దేశంలో తెలంగాణకు దక్కిన ప్రాముఖ్యత .

### సమ్మిట్ ముగియాగానే ఫ్యూచర్ సిటీ కార్యరూపం .



*తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ.. దేశంలో మరే ఇతర కొత్త నగర నిర్మాణానికి దక్కని అరుదైన ప్రాముఖ్యతను దక్కించుకుంది. 13,500 ఎకరాల్లో సువిశాలంగా రూపుదిద్దుకోనున్న ఈ నగరం, కేవలం రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయంతోనే ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక గమ్యస్థానంగా నిలిచింది. ఈ సమ్మిట్‌లో 44 దేశాల ప్రతినిధులు హాజరు కావడం, రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరగడం ఫ్యూచర్ సిటీ పట్ల ఇన్వెస్టర్ల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.*

**దశ, హైదరాబాద్:** దేశంలో ఇప్పటికే అనేక స్మార్ట్ సిటీలు, కొత్త నగరాల నిర్మాణ ప్రతిపాదనలు దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికత, కార్యాచరణ వేగానికి నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీ కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. మౌలిక సదుపాయాలు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఇన్ఫ్రా, ఎంటర్టైన్మెంట్, డిఫెన్స్,

మిగతా 4వ పేజీలో






## సీఎం రేవంత్‌ను కలిసిన అఖిలేష్ యాదవ్

**దశ, హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, లోక్సభ సభ్యుడు అఖిలేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి హైదరాబాద్ వచ్చిన అఖిలేష్ యాదవ్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి తో కొద్దిసేపు సమావేశమయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## తొలివిడతలో గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది

కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టమైందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలివిడతలో ఘనవిజయం సాధించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల విజయం అని..

4




## పంచాయితీ ఎన్నికల్లో రేవంత్ సత్తా..

4

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన తొలివిడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల హవా స్పష్టంగా కనిపించింది.




# ఫస్ట్ టూ ట్వల్త్... ఒక్కటేబోర్డు.

**కలిసి పోనున్న ఎస్ఎస్సీ , ఇంటర్మీడియట్ బోర్డు.**

**తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047లో వెల్లడి.**

**దశ, హైదరాబాద్:** తెలంగాణ పాఠశాల విద్యలో అతిపెద్ద మార్పులు రానున్నాయి. ఇప్పటిదాకా పదో తరగతి వరకు ఉన్న ఎస్ఎస్సీ బోర్డు, ఇంటర్ వరకు ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు రెండు కలిసి పోనున్నాయి. ఈ మేరకు 1 నుంచి 12వ తరగతి వరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047లో ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న సెకండరీ స్కూల్ సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ బోర్డులను ఒకే అధికారంతో భర్తీ చేయడం ద్వారా తెలంగాణ తన పాఠశాల విద్యా వ్యవస్థను పునర్నిర్మించనుంది. కొత్త బోర్డు అన్ని వర్గాల పాఠశాలలకు విద్యా ప్రమాణాలు, నాణ్యతా నిబంధనలు, గుర్తింపును నిర్వహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. డ్యూయల్‌బోర్డు వ్యవస్థ నుండి వైదొలగాలని కేంద్రం రాష్ట్రాలకు చెబుతోంది. ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలలు వంటి ఒకే ప్రాంతంలో పనిచేసే పాఠశాలలు ఒకే ప్రధానోపాధ్యాయుడి కింద ఒకే సంస్థలో విలీనం అవుతాయి. ఈ ఏకీకృత పాఠశాలలు అన్నమాట ప్రీప్రైమరీ నుండి 10వ తరగతి వరకు తరగతులను అందిస్తాయి. హైస్కూల్‌గా మారుతుంది. విలీనం ముందు విద్యార్థులకు తగిన ప్రత్యామ్నాయాలు అందిస్తారు. దీని ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుంది. ఒకే ప్రాంతం, ఒకే ప్రదేశంలో ఉన్న వివిధ పాఠశాలలు ఒకే గొడుగు కిందకు వస్తాయి.ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో దశలవారీగా

మిగతా 4వ పేజీలో



4

## కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ కన్నుమూత.

**దశ, ముంబయి:** కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్(90) కన్నుమూశారు.

## నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

**దశ, హైదరాబాద్:** అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జయంత్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎలక్టెడ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి సాయి, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించి అగ్రరాజ్యంలో స్థిరపడ్డా మాతృభూమిపై ప్రేమతో 35 ఏళ్ల క్రితం



తమ సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలతో తెలుగు వారికి అన్ని రకాలుగా సేవలు చేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. హైదరాబాదు విశాఖపట్నం తో పాటు గ్రామీణ మండల ప్రాంతాలలో

మిగతా 4 లో



## ఇండిగో సంక్షోభం..

**నలుగురు అధికారులపై డీజీసీఏ వేటు.**


**దశ, న్యూ ఢిల్లీ:**;దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో లో సంక్షోభం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ సంక్షోభంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగానే నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్లపై వేటు వేసింది. అయితే, వీరి తొలగింపు వెనుక ఎలాంటి కారణాన్ని డీజీసీఏ పేర్కొనలేదు.

మిగతా 4 లో

# డివిజన్ల పునర్విభజన షురూ..

**డివిజన్ల ఏర్పాటుతో పాటు రాజకీయ వర్గాల్లో నూతనోత్సాహం.**

**దశ, హైదరాబాద్:** ఎల్బీనగర్ నియోజకవర్గంలో డివిజన్ల పునర్విభజనతో నూతన డివిజన్ల ఏర్పాటుతో పాటు రాజకీయ వర్గాల్లో నూతనోత్సాహం కనిపిస్తుంది. జీహెచ్ఎంసీలో శివారు ప్రాంతాలను విలీనం చేసిన అనంతరం నూతన డివిజన్లను వాటి పేర్లలో ప్రాథమిక నోటిఫికేషన్ ప్రకటించారు.కాగా,ఎల్బీనగర్ జోనల్ లోని హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్ల పరిధిలోని డివిజన్లను పునర్విభజన చేశారు. నూతనంగా 9 నూతన డివిజన్లు ఏర్పాటు కాబోతున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మూడు సర్కిళ్లలో ఇప్పటివ రకు మొత్తం 13 డివిజన్లు ఉండగా, వాటి స్థానంలో మొత్తం 22 డివిజన్లు రానున్నాయి. నూతన డివిజన్ల ఏర్పాట్లపై అభ్యం తరాలు, సలహాలు, సూచనలు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు కోరుతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 11 డివిజన్లు ఉన్నాయి. వీటికి అదనంగా నూతనం గా 7 డివిజన్లు ఏర్పాటు చేయడంతో మొ త్తంగా 18 డివిజన్లు ఏర్పాటు కానున్నాయి. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లను సైతం పునర్విభజన చేశారు. రెండు డివిజన్ల స్థానం లో మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ జోనల్ పరిధిలో ఇప్పటి వరకు మూడు సర్కిళ్ల ఉన్నాయి. వీటిలో హయత్ నగర్,




ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిళ్లు ఉన్నాయి. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నాలుగు డివిజన్లు నాగోల్, మన్సూరాబాద్, హయత్ నగర్, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్లు ఉన్నాయి.

మిగతా 4 లో

## జనవరి 21 నుంచి 25 వరకు ఐఎంటెక్స్ ఎక్స్ పో



**దశ, హైద్రాబాద్ :** ఆసియాలోనే అతిపెద్ద మెటల్ ఫార్మింగ్ టెక్నాలజీ ప్రదర్శన ఐఎంటెక్స్ ఫార్మింగ్ 2026ను వచ్చే నెల నిర్వహిస్తున్నట్లు ఇండియన్ మెషీన్ టూల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎంటీయూఎంఏ) ప్రకటించింది. బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బీఐఈసీ) లో జనవరి 21 నుంచి 25 వరకు ఇది జరుగుతుంది. ఈ ప్రదర్శనలో 20 దేశాలకు చెందిన 600కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్నారు. టూల్టెక్, అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్, వెల్డ్ఎక్స్పో, మోల్డెక్స్ ఇండియా, ఫాస్టెనెక్స్ ఇండియా వంటి కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఫార్మింగ్ టెక్నాలజీపై సెమినార్, ఐ2 అకడెమియా స్క్వేర్, యూత్ ప్రోగ్రామ్ వంటివి ఉంటాయి. జర్మనీ, ఇటలీ, జపాన్, తైవాన్ లాంటి దేశాల ప్రదర్శనదారుల బృందాలు పాల్గొంటాయి. ఈ ప్రదర్శన స్వదేశీ ఉత్పత్తుల తయారీని వేగవంతం చేస్తుందని ఐఎంటీయూఎంఏ ప్రెసిడెంట్ మోహినీ కేల్కర్ చెప్పారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆండాళ్ అమ్మ ఉంజలి సేవోత్సవం



**దశ, యాదగిరిగుట్ట:** శ్రీ స్వామి వారి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు జరిపించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

## భార్యను కాపురానికి పంపడం లేదని... మామను చంపిన అల్లుడు



**దశ, సంగారెడ్డి:** అమీన్ పూర్ లో దారుణం చోటుచేసుకుంది. భార్యను కాపురానికి పంపడం లేదని మామను అల్లుడు హత్య చేసాడు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడలో మామ చిత్తారి చంద్రయ్యను(58) కత్తి తో అల్లుడు అల్లుడు కడావత్ రమేష్ పొడిచాడు. చంద్రయ్య మృతి చెందాడు. అల్లుడు కూతురుతో తరుచూ గొడవ పడుతుండడంతో కూతురు పుట్టింటి వద్దనే ఉంటున్నాడు. భార్యను కాపురాని కి పంపడం లేదని మద్యం మత్తులో మామ చంద్రయ్య పై అల్లుడు రమేష్ కత్తితో దాడి చేసాడు. చంద్రయ్య కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అమీన్ పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రయ్య హత్యలో కొన్ని విషయాలు వెలుగు లోకి వచ్చాయి. నిందితుడు రమేష్ తన కన్న కూతురితో అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లి లక్ష్మి పిల్లలు, తండ్రి చందరయ్య ఇంటికి వచ్చేసారు. దీంతో తరచూ భార్య, అత్తింటి వారితో నిందితుడు రమేష్ అలియాస్ రామకృష్ణ గొడవ పడుతున్నాడు. ఈ నేపద్యంలోనే గురువారం రాత్రి మామ చంద్రయ్యను కత్తితో పొడిచి హత్య చేసాడు. హత్య చేసిన సమయంలో కుటుంబ సభ్యులు గొడవను ఆపుదామని వస్తుంటే అందరినీ చంపేస్తానని బెదిరించాడు.

## జనవరి 31న చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు



**దశ, యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో వైదిక ప్రచారం ధార్మిక ప్రచారంలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 31న వ్యాస పూర్ణిమ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనల కార్యక్రమం ఉంటుందని ఆలయ అధికారులు తెలియజేశారు. ఈ మేరకు టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ను శుక్రవారం కలిసి ప్రవచన కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. కావున భక్తులంతా ఈ కార్యక్రమాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.

## జల్సా వాల్ పోస్టర్ విడుదల



**దశ, ఆమనగల్లు :** వనపర్తి జిల్లా కొత్తకోట ఏ టూ జడ్ రాయల్ ఫంక్షన్ హాల్లో అబేద్ ఉసెని ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగే ఖాజా గరీబ్ నవాజ్ కాన్ఫరెన్స్ జల్సా కార్యక్రమం వాల్ పోస్టర్ ను శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహమ్మదీయ మజీద్ లో కమిటీ అధ్యక్షుడు ఖాదర్ ఖాద్రి సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21వ జరిగే జల్సా కార్యక్రమాన్ని పట్టణ మరియు మండల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా హుజూర్ ఖాజిం పాషా నూతన మసీద్ భూమి పూజ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాబా షర్ఫుద్దీన్ ఖాద్రి,చాంద్ పాషా, అబ్దుల్ ఖాదర్, మహబూబ్ అలీ, మోహీన్, సిరాజ్ జహీర్, జహంగీర్ పాషా, బాబా, కరీం, రఫీ, షాకీర్, జునైద్, ఖలీం, తదితరులు ఉన్నారు.

# ప్రేమ వివాహం చేసుకుందని.. తల్లిపై కూతురు గెలుపు

❖ *పంచాయతీలో కూడా ప్రేమదే విజయం.*



**దశ, జగిత్యాల:** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు కూడా వచ్చేశాయి. డిసెంబర్ 11 గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించగా.. అర్ధరాత్రి 2 గంటల వరకు ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పంచాయతీ ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో చిత్ర విచిత్ర సంఘటనలు వెలుగు చూశాయి. వీటిలో ఓ చోట మాత్రం రసవత్తర పోరు జరిగింది. కారణం అక్కడ తల్లి, కుమార్తెలు ఇద్దరు బరిలో నిలవగా.. కుమార్తె విజయం సాధించింది.అసలు మ్యాటర్ అది కాదు ఇక్కడ. సదరు కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని.. తల్లిదండ్రులు ఆమెను ఇంటి నుంచి పంపేశారు.

కొన్నాళ్లుగా మాట్లాడటం లేదు. అలాంటిది తల్లి, కుమార్తె ఇద్దరు సర్పంచి పదవికి పోటీ పడటం ఆసక్తికరంగా మారగా.. చివరకు పంచాయతీలో కూడా ప్రేమే విజయం సాధించి.. కుమార్తె గెలిచింది. ఈ సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో వెలుగు చూసింది. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తల్లి కూతుర్లు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. గ్రామానికి చెందిన పల్లెపు సుమలత ప్రేమ వివాహం చేసుకొని అదే ఊరిలో నివాసం ఉంటోంది. తల్లి శివరాత్రి గంగవ్వ కూడా అదే గ్రామంలో ఉంటుంది. ప్రేమ వివాహం చేసుకోవడం వల్ల కూతురుతో మాటలు లేవు. వీరి గ్రామంలో సర్పంచ్ పదవికి బీసీ మహిళ రిజర్వేషన్ రాగా.. ఇద్దరు తల్లి కూతుర్లు బరిలో నిలిచారు. దాంతో, వీరిద్దరి మధ్య ప్రచార పోరు హోరాహోరీగా నడిచింది.తనని గెలిపించాలని తల్లి, కూతుర్లు ఎవరికి వారే ప్రచారం నిర్వహించారు.

చివరికి తల్లిపై కూతురు నెగ్గింది. 91 ఓట్ల మెజారిటీతో సుమలత తన తల్లిని ఓడించింది. తల్లి శివరాత్రి గంగవ్వ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి కాగా.. సుమలత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి. తల్లి కూతురు మధ్య పోటీలో కూతురు విజయం సాధించడం ఆసక్తికరంగా మారింది. ఈ విజయంపై సుమలత మాట్లాడుతూ.. గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పుకొచ్చింది. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తానని తెలిపింది.

## లొంగిపోయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకరరావు



**దశ, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు పీఎస్‌లో లొంగిపోయారు. ఫిజికల్ గా టార్చర్ చేయవద్దని పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశించడం తెలిసిందే. ప్రభాకర్ రావును కొన్ని గంటలపాటు విచారించనున్నారు. అనంతరం మేజిస్ట్రేట్ ఎదుట ఎస్ఐబీ మాజీ చీఫ్ ను హాజరు పరిచారు.తెలంగాణలో గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నాయకులు, నటీనటులు, న్యాయమూర్తులు, పారిశ్రామికవేత్తలతో సహా పలువురి ఫోన్లను చట్టవిరుద్ధంగా ట్యాప్ చేశారనే ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు, అక్రమ నిఘా, బెదిరింపులు, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటం వంటి అభియోగాలు నమోదయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పదేళ్లుగా ఓఎస్డీగా పనిచేసిన పీ. రాజశేఖర్ రెడ్డి వంటి ఇతరులను కూడా సిట్ ప్రశ్నించింది. ప్రభాకర్ రావు లొంగిపోయి కస్టడీ విచారణకు సహకరిస్తే, ట్యాపింగ్ నెట్‌వర్క్ డొంక మరింత కదిలి, ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి రాజకీయ ప్రముఖుల పాత్రలు బహిర్గతమవుతాయని భావిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్ర పోలీసుల పని తేలిక చేసింది.




## మాకు ఓటు వేశార లేదంటే మా డబ్బులు మాకు ఇచ్చేయండి

❖ *ఓడిన సర్పంచ్ అభ్యర్థుల డిమాండ్*
❖ *కాంగ్రెస్ జెండా పట్టుకుని ఓటు వేశానని ప్రమాణం చేయండి*
❖ *ఓటు వెయ్యకుంటే మా డబ్బులు మాకు ఇవ్వండి*
❖ *మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి సొమ్లా తండాలో విచిత్ర ఘటన*

**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో ఆసక్తి ఘటన చోటు చేసుకుంది మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి మండలం సోమ్లా తండా లో మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అదే తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా కౌసల్య పోటీ చేసి ఓటమి చెందారు, అయితే ఎన్నికల ముందు రోజు తండాలో ఇంటింటికీ ఓటుకు డబ్బులు పంపిణీ చేశామని వాటిని తిరిగి ఇచ్చేయాలని జెండా పట్టుకుని తిరుగుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు, ఇంటింటికీ వెళ్లి మాకు ఓటు వేశారా లేదా ప్రమాణం చేయించుకుంటున్నారని అన్నారు, గ్రామస్తులు అభ్యర్థి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది, ప్రస్తుతం విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది, దీంతో పోలీసులు రంగప్రవేశం చేసారు.

## పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా ఉపాధి హామీ పథకం

❖ *పనిరోజులు 120కు పెంపు*




**దశ, న్యూఢిల్లీ:** కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయానికి తెరలేపింది. ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది. ఇప్పటివరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఉన్న పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పేరు మార్పుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటివరకు ఉన్న పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచింది. ఇక ఉపాధి హామీ కూలీల వేతనాలను కూడా పెంచింది. ఇక పథకానికి రూ.1.51 లక్షల కోట్లను కేటాయిస్తూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దేశవ్యాప్తంగా పల్లెల్లో ఉండే పేదలకు ఉపాధి కల్పించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చే నిర్ణయానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఈ పథకంలో 100 రోజుల పని దినాలు ఉండగా.. వాటిని సంవత్సరానికి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ గ్యారంటీ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక ఒక రోజుకు కూలీలకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక ఈ పూజ్య గ్రామీణ రోజ్‌గార్ యోజన కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.51 లక్షల కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుంది. వాస్తవానికి ఈ పథకం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ1 ప్రభుత్వం.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో ప్రారంభించారు. ఆ తర్వాత దానికి మహాత్మా గాంధీ పేరును జోడించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి భద్రతను పెంచడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గ్రామాల్లో నైపుణ్యం లేని శ్రమ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతీ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధికి హామీ ఇవ్వబడుతోంది.

## ఉత్కంఠకు తెర.. ఎన్నికైన ఉపసర్పంచ్



*ఉపసర్పంచిగా ఎన్నికై కొంగరి రాజుకు అభినంధనలు తెలుపుతూ...*

**దశ, దౌల్తాబాద్:** తొలి దశ గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సర్పంచ్ ల ఎన్నిక సజావుగా ముగిసింది. మండలంలోని ముభారస్‌పూర్‌లో మాత్రం ఎన్నికలు ఉత్కంఠకు తెరతీశాయి. అత్యంత వాడీవేడీగా జరిగిన ఎన్నికల సంగ్రమంలో కనుగుల విజయ స్వామి సర్పంచిగా గెలుపొందారు. కనుగుల విజయస్వామి ప్యానెల్ ముగ్గురు సభ్యులు మాత్రమే గెలుపొందడంతో.. ఉపసర్పంచి ఎన్నిక ఉత్కంఠగా మారింది. బోట్క అరుణ రామచంద్రం ప్యానల్ లో 7గురు వార్డు సభ్యులు గెలుపొండంతో ఉపసర్పంచి ఎన్నికల్లో కొంత సదిగ్ధం నెలకొంది. ఈ సందిగ్దానికి తెరదించుతూ.. ఏడుగురు సభ్యులు కలిసి కొంగరి రాజును ఉపసర్పంచి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఉపర్పంచ్ ఎన్నికకు తెరపడింది. మండలంలోని మల్లేశంపల్లి గ్రామ వార్డు మెంబర్ గా ఎన్నికైన మిర్గం రమేష్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్గం రమేష్ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని కల్పించిన వార్డు ఓటర్లకు, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు సేవాచేస్తాను అన్నారు.



**మిర్గం రమేష్, మల్లేశంపల్లి 3వ వార్డు సభ్యుడు**



**ముభారస్‌పూర్ గ్రామ సర్పంచిగా గెలుపొందిన కానుగుల విజయ స్వామి**




## మగవాళ్ల కష్టాలను అర్థం చేసుకున్న రాజ్యసభ ఎంపీ

**దశ, హైదరాబాద్:** భారతదేశంలో పురుషుల హక్కులు, సంక్షేమం కోసం దీర్ఘకాలం నుంచి నడుస్తున్న పోరాటానికి పార్లమెంటరీ మార్గం సుగమమైంది. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ డిసెంబర్ 6న 'నేషనల్ కమిషన్ ఫర్ మెన్ బిల్, 2025'ను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. . ఇది ప్రైవేట్ మెంబర్ బిల్. సాధారణంగా ప్రైవేటు మెంబర్ బిల్లులు ఆమోదం పొందడం దాదాపుగా అసాధ్యం. ఈ చట్టం ద్వారా పురుషుల హక్కులను కాపాడేందుకు స్వతంత్ర చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయాలని, లింగవివక్ష చూపని చట్టాలు అమలు చేయాలని, త్వరిత కోర్టులు, తప్పుడు కేసులకు కఠిన శిక్షలు విధించాలని ఎంపీ అశోక్ కోరుతున్నారు. భారతదేశంలో మహిళల హక్కుల కోసం నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ, పురుషుల సంక్షేమానికి ఎటువంటి ప్రత్యేక సంస్థ లేకపోవడంపై కొంత కాలంగా చర్చ జరుగుతోంది. డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ ప్రవేశ పెట్టిన ఈ బిల్, పురుషులు ఎదుర్కొంటున్న సమస్యలైన ఆత్మహత్యల రేటు పెరగడం, సెక్షన్ 498A , తప్పుడు కేసులు, కుటుంబ కోర్టుల్లో ఆలస్యాలు వంటి అంశాలను చర్చించి పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. డేటా ప్రకారం, భారతదేశంలో పురుషుల ఆత్మహత్యలు మహిళల కంటే ఎక్కువగా ఉన్నాయని, చట్టాలు లింగపక్షపాతంతో ఉన్నాయని అశోక్ కుమార్ వాదిస్తున్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..

03
శనివారం
13-12-2025
WWW.DASHANEWS.COM



# అంబర్పేట్–గోల్నాక సర్వీస్ రోడ్ ప్రారంభం

❖ ట్రాఫిక్ ఇబ్బందులకు ఉపశమనం

**దశ, హైదరాబాద్:** గత నాలుగేళ్లుగా అంబర్పేట్ నియోజకవర్గ పరిధిలోని చే నెంబర్ నుంచి గోల్నాక వైపు జరుగుతున్న రోడ్ పనుల కారణంగా అంబర్పేట్, ఉప్పల్, రామంతపూర్ పరిధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరికి ఈ సమస్యకు పరిష్కారం లభించింది. అంబర్పేట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చొరవ తో ఈ సర్వీస్ రోడ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతల నరసింహారెడ్డి తెలిపారు. రోడ్డులో రాకపోకలు ప్రారంభమైన నేపథ్యంలో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత బిఆర్ఎస్ పార్టీ నాయకులు నూతనంగా ప్రారంభించిన ఈ సర్వీస్ రోడ్డును పరిశీలించారు.

# దేశంలో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు

❖ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బి.బాలకిష్టారెడ్డి




**దశ, హైదరాబాద్ :** దేశంలో ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థాయికి ఎదుగొచ్చని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం బర్కత్ పుర లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి ఫార్మసీ మహిళా కళాశాల 3వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. నేడు ఫార్మసీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావడం జరిగిందని విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరిస్తేనే ఫార్మసీపై పట్టు సాధించవచ్చన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ మాట్లాడుతూ భారత దేశం ప్రస్తుతం ఫార్మసీ, డ్రగ్ రంగాలలో ఎంతో ఉన్నత స్థాయిలో ఉందన్నారు. హెల్త్ కేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించాలని, వారికి వచ్చే మంచి ఆలోచనలే వారి జీవితాలను మలుపు తిప్పుతాయని చెప్పారు. మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం విద్యాభ్యాసం చేయాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల, విశ్వవిద్యాలయం, దేశ గౌరవాన్ని కాపాడుతామని గ్రాడ్యుయేట్స్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ మహిళా విద్యా సంఘం గౌరవ కార్యదర్శి, కళాశాల కార్యదర్శి ప్రొఫెసర్ కట్టా ముత్యంరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు భారీ సంఖ్యలో సందర్శకులు

❖ ఆసక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశం పై సదస్సు



**దశ, హైదరాబాద్:** ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డే కు మూడవ రోజు శుక్రవారం నాడు వేలాది మంది తో కిటకిటలాడింది. "రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్" అనే అంశంపై ప్రారంభమైన నేటి సెషన్ కు నగరంలోని పలు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, AI, ML వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్‌మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి. సత్యనారాయణ, మాజీ చైర్మన్, UIDAI; మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, CTO, అవికా, కిషోర్ ఉప్పలపాటి, CEO, Qylis లు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్ఫర్మేషన్ , ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. ఈ రోజు కార్యక్రమానికి దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేలా మంది విద్యార్థులు, 1000 ప్రజలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తాను

❖ సర్పంచ్ అభ్యర్థి నాగిరెడ్డి రంగమ్మ, వీరారెడ్డి



**దశ, నడిగూడెం:** మండల పరిధిలోని నారాయణపురం (కోడిపుంజుల గూడెం) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాగిరెడ్డి రంగమ్మ వీరారెడ్డి గెలిపించాలంటూ గ్రామంలో పలు వార్డులలో వార్డు మెంబర్లుతో కలసి ఓట్లను అభ్యర్థించారు. శుక్రవారం పెద్ద ఎత్తున ముమ్మర ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి రంగమ్మ వీరారెడ్డి మాట్లాడుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామం లో అర్హులై పెన్షన్ రానివారు కొత్త పెన్షన్ దారులు దరఖాస్తులు చేసుకోగానే అధికారులతో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కలిపించేందుకు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఇప్పిస్తానని తెలిపారు . గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో యువత, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ హాయంలోనే గ్రామీణ పల్లెలు అభివృద్ధి

❖ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు

❖ 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వ పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి

❖ *గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ పిలుపు




**దశ, కోదాడ:** పది సంవత్సరాల కెసిఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో గణనీయమైన అభివృద్ధి సాధించి గ్రామ స్వరాజ్యం వెల్లివిరిసిందని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందని, గ్రామీణపల్లెలు, తాండాలు, గూడాలు మహానగరాల వరకు అన్ని రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టించిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు.

శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వేట. నాగలక్ష్మి శివాజీ దంపతులతో పాటు, పార్టీమండల నాయకులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజల్ని నమ్మించి మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సారధ్యంలోని రేవంత్ ప్రభుత్వం నేటి వరకు ఏఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందని, గ్రామీణ పల్లెల్లో గత రెండు సంవత్సరాలుగా పరిపాలన స్తంభించి పల్లెల్లో అభివృద్ధి పడకేసిందని, కనీసం డ్రైనేజీ గుంటల్లో, మురుకు కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడు లేక ,వీధిలైట్లు పారిశుద్ధ్య చర్యలు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన లేక పల్లె జనం అల్లాడుతున్నారని, నాటి పదేండ్ల పాలనలో కెసిఆర్ తండాలను సైతం గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది,

ప్రతి చిన్న గ్రామపంచాయతీ నుండి మేజర్ గ్రామపంచాయతీల వరకు ఇంటింటికి చెత్త బుట్టలు పంచి, వీధుల్లో చెత్తాచెదారం ఇతర వ్యర్థాలను ఎత్తేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ అందించి, నిరంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడుతూ పల్లెల్ని పరిశుభ్రంగా ఉంచారని, ప్రతి వీధిలో వీధిలైట్లు నిరంతరం మురుగునీటి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ప్రతి గ్రామానికి వన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాగణం ఏర్పాటు, క్లస్టర్ల వారీగా రైతుల కోసం రైతు వేదికల ఏర్పాటు, పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవంలో చెట్లు నాటడం, గ్రామంలోని రోడ్లన్నీ సీసీ రోడ్డు గా మార్చడం, డ్రైనేజీ కాలువల నిర్మాణం,

ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీరు పంపిణీ, మిషన్ కాకతీయ పథకంతో చెరువుల్లో మట్టి తొలగించి చెరువు నీటిసామర్థ్యం పెంచడం, ఇలా అనేక సంక్షేమ పథకాలతో గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు అభివృద్ధి దిశలో ముందుకుసాగుతూ దేశస్థాయిలో ఎన్నో విశిష్టమైన అవార్డులు అందుకొని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా మన బాపు కెసిఆర్ పరిపాలన ఉన్నదని, కావున ప్రజలందరూ మరొకసారి నాటి కేసిఆర్ ప్రజారంజక పరిపాలనకు మద్దతు తెలుపుతూ, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న

స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మరియు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని వారు ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మునగాల పిఏసిఎస్ చైర్మన్ కంది బండ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్.పి.రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి సహకారం అందిస్తాం

❖ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు

**దశ, దౌల్తాబాద్:** డిసెంబర్ 12: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ పంచమి రాజు, వార్డు సభ్యులు పంచమి వినోద్, పంచమి రామస్వామి, మిద్దె బాబు (సాయవ్వ) లను సన్మానించారు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత్ రావు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పట్ల ప్రజలకు నమ్మకం కలిగిన నాయకులు ఎన్నిక కావడం కోనాపూర్‌కు శుభ సూచికమని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేలా కొత్త ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దుబ్బాక ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోనాపూర్ గ్రామం ఎన్నడూ చూసని అభివృద్ధిని సాధించే అవకాశం ఇప్పుడు వచ్చినదని అన్నారు. ఉప సర్పంచ్ పంచమి రాజు నాయకత్వంలో గ్రామం మరింత ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలతో కలసికట్టుగా పనిచేస్తే గ్రామ అభ్యున్నతి సాధ్యమవుతుందని సూచించారు. టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి మాట్లాడుతూ, కోనాపూర్ గ్రామంలో యువత రాజకీయాల్లో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. పారదర్శక పాలన, ప్రజలకందుబాటులో ఉండే సేవలు అందించడంలో కొత్తగా ఎన్నికైన నాయకులు ఆదర్శంగా నిలవాలని సూచించారు. మాజీ వార్డు సభ్యుడు పంచమి సంజీవ్, గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులున్నారు.

# షాహీ ఎక్స్ పోర్ట్స్ కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే తాట తీస్తాం



❖ సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ రాకతో స్పందించి వచ్చిన లేబర్ కమీషనర్, కంపెనీ యాజమాన్యం

❖ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే మహిళా కార్మికుల సమస్యను పట్టించుకోవాలి

❖ కె. నారాయణ, సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి

**దశ ఓయూ:** నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికుల చేపట్టిన 5వ రోజు నిరసన ధర్నా కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి నారాయణ విచ్చేసి పూర్తి మద్దతు, సంఘీభావంను ప్రకటించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, కె. ధర్మేంద్ర, రచ్చ కిషన్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఇతర ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. సిపిఐ జాతీయ నేత k. నారాయణ సాయి ఎక్స్ ప్రెస్ మహిళా కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నారని తెలుసుకొని ఆందోళన కార్యక్రమానికి వచ్చిన శ్యాంసుందర్ జాజుల DCL డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వివరణ: షాహి ఎక్స్పర్ట్స్ జిఎం మురళి లిఖిత పూర్వకంగా లేక రాసిచ్చారు వారం రోజుల గడువు కోరినట్లుగా, లేనియెడల లేబర్ ఆఫీస్ కి వచ్చి ఫిర్యాదు చేసి మళ్లీ మీ ఆందోళన కొనసాగించాలని మహిళ కార్మికులను శ్యాంసుందర్ జాజుల వారు కోరారు గాజుల.

# ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుక








**దశ, ఆమనగల్లు :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి పురస్కరించుకొని కేంద్ర సత్యసాయి సేవాసమితి నిర్వహిస్తున్న ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఊరేగింపు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. రథయాత్ర ఊరేగింపులో సత్యసాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్ర ఊరేగింపు కార్యక్రమానికి సత్యసాయి సేవ సమితి రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ యాదగిరిరావు, సరూర్ నగర్ సేవా సమితి కన్వీనర్ హరి తో పాటు ప్రముఖ సత్యసాయి భక్తుడు గుబ్బ ఈశ్వరయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి మందిరంలో ఉదయం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆమనగల్లు కు విచ్చేసిన ప్రేమ ప్రవాహిని వాహనాన్ని శోభాయమనంగా పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు ఊరేగింపు ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన రహదారులతోపాటు ముఖ్య వీధుల గుండా ప్రేమ ప్రవాహిని రథయాత్ర ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో చిన్నారులు పలువురు దేవుళ్ళ వేషధారణలు పాల్గొని చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే భజన కీర్తనలు, సత్యసాయి సంకీర్తనలు, కళాకారుల కోలాటాల విన్యాసాల ఊరేగింపు తో వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ప్రేమ ప్రవాహిని రథయాత్ర పై భక్తులు పుష్పాలను చల్లుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఊరేగింపు సందర్భంగా సత్య సాయి నామస్మరణ పురవీధులన్నీ మారు మ్రోగాయి. సత్య సాయి బాబా శతజయంతి పురస్కరించుకొని భక్తుడు ఆలేటి నారాయణ సాగర్ పేదలకు దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆమనగల్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీనివాస్, సేవాసమితి సీనియర్ ప్రతినిధులు దొంతు పుల్లయ్య, దొంతు విశ్వనాథం, కృష్ణారెడ్డి, రాము, ఆమనగంటి సంజీవ్ కుమార్, బ్రహ్మం, శేఖర్ , శంకర్, అలాజిగౌడ్, పోలిశెట్టి శ్రీను, ప్రభాకర్, వేణు, గుర్రం కేశవులు, పాపిశెట్టి రాము, గుర్రం సురేష్, మహిళ సేవ సమితి సభ్యులు కన్వీనర్ దొంతు సంధ్య, దొంతు విజయలక్ష్మి, సృజన, అలివేలు, అశ్విని తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ ప్రవేశ పరీక్ష సమర్ధవంతంగా జరపాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**దశ, కొమురం భీం(డిసెంబర్ 12) :** నేడు జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. శుక్రవారం సిర్పూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తహసిల్దార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నవోదయ పరీక్షకు సంబంధించి గదుల కేటాయింపు, అభ్యర్థుల సౌకర్యం ఫర్నిచర్, గదులలో వెలుతురు, మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

## తొలివిడతలో గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది

### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




**దశ, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టమైందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలివిడతలో ఘనవిజయం సాధించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల విజయం అని.. అన్ని వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని తెలియజేశారు. ఈ గెలుపుతో ప్రజల పట్ల తమ బాధ్యత మరింత పెరిగిందని, 2,3 దశల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయని మహేష్ గౌడ్ అన్నారు. ఓట్ చోరీతోనే తెలంగాణలో బిజెపి ఎంపిలు గెలిచారని, తెలంగాణలో 8 మందిని ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిచింది ఎంత? అని బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలకు వేసిన ఓట్లు ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల బాగోతాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బయటపెడుతోందని, కవిత ఆరోపణలపై దర్యాప్తు జరపాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరతానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో రేవంత్ సత్తా..




**టఫ్ ఫైట్ ఇచ్చిన బీఆర్ఎస్.**

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో జరిగిన తొలివిడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల హవా స్పష్టంగా కనిపించింది. అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఏకగ్రీవాలను కూడా కలుపుకొని కాంగ్రెస్ మద్దతుదారులు 2,383 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. సిద్దిపేట జిల్లా మినహా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకుంది. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారు సర్పంచులు కావడంతో తొలి విడత ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తొలి గోల్ కొట్టారని కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటోంది. పలు చోట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీ గట్టిపోటీ ఇచ్చింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన 1,146 మంది సర్పంచ్ అయ్యారు. బీజేపీ 200 లోపు స్థానాలు నెగ్గింది. ఈ విడతలో స్వతంత్ర అభ్యర్థులు 455 పంచాయతీల్లో విజయం సాధించగా, వీటిలో సీపీఎం 14, సీపీఐ 16 చోట్లకు పైగా కైవసం చేసుకున్నాయి. చలిగాలులు వీస్తున్నప్పటికీ, ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. కొందరు వృద్ధులు అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రాలకు రాగా, పసి పిల్లలతో మహిళలు, దివ్యాంగులు సైతం పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేశారు. మొత్తం 53,57,277 మందికి గాను 45,15,141 మంది ఓటు వేశారు. వీరిలో అత్యధికంగా మహిళలు 23,15,796 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, పురుషులు 21,99,267, ఇతరులు 78 మంది తొలి విడత ఎన్నికల్లో ఓటు వేశారు. తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో 396 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 3,834 సర్పంచి, 27,678 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 84.28 శాతం ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యల్పంగా 71.79 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్‌కు గట్టి పట్టున్న నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.



## కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ కన్నుమూత

**దశ, ముంబయి:** కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్(90) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. శివరాజ్ పాటిల్ మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శివరాజ్ పాటిల్ మృతి తనను కలిచి వేసిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. లాతూరు ప్రాంతంలోని చాకూర్ గ్రామంలో 1935 అక్టోబర్ 12న జన్మించారు. అప్పట్లో లాతూరు హైదరాబాద్ స్టేట్‌లో ఉంది. బాంబే యూనివర్సిటీలో పిజి చేశారు. 1963లో విజయ పాటిల్‌ను వివాహం చేసుకున్నారు. శివరాజ్ పాటిల్, విజయ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లాతూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఏడు సార్లు ఎంపి గెలిచి ప్రజలకు సేవలందించారు.



## ఫస్ట్ టూ ట్వెల్త్... ఒక్కటే బోర్డు.

**మొదటి పేజీ తరువాయి**

ప్రీప్రైమరీ తరగతులను ప్రవేశపెడుతుంది. సరిపడా ఉపాధ్యాయులను కూడా అందిస్తుంది. కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, వయస్సుకు తగిన ఏఐ అక్షరాస్యతతో పాటు పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్యను ఏకీకృతం చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. పరీక్షా వ్యవస్థ, అభ్యాస అంచనా పద్ధతులను కూడా పునఃరూపకల్పన చేస్తారు.విద్యా ప్రమాణాలను నియంత్రించడానికి తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. విద్యార్థిఉపాధ్యాయ నిష్పత్తిని చూస్తారు. దీని ఆధారంగా అవసరమైన చోట ఉపాధ్యాయులను పోస్ట్ చేస్తారు. జిల్లా, మండల స్థాయి సమీక్షలు ప్రతి సంవత్సరం ఉంటాయి. టెక్నాలజీ ద్వారా ట్రాన్స్‌ఫర్ రిపోర్ట్ తయారు అవుతుంది. నియామకాలు కోర్ సబ్జెక్టులు, ఆర్ట్స్, శారీరక విద్య, కౌన్సెలింగ్ వంటి అనుబంధ రంగాలను కవర్ చేస్తాయి. పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పీహెచ్‌డీ అర్హత ఉంటే.. వారిని ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ కళాశాలలలో కూడా నియమించవచ్చు.ప్రభుత్వ DIET కళాశాలలను కొత్త ప్రీప్రైమరీ ఉపాధ్యాయులు, ఇన్‌సర్వీస్ సిబ్బంది కోసం కోర్సులను అందించే విద్యా కేంద్రాలుగా మారుస్తారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నెట్‌వర్క్‌లను ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా చేయనుంది. దీనిద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెడుతుంది. అంతేకాదు ఎన్ఆర్ఐలను కూడా ఇందులో భాగం చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## ఇండిగో సంక్షోభం..




**మొదటి పేజీ తరువాయి**

డీజీసీఏ ఆగ్రహానికి గురైన ఆ నలుగురు విమానయాన భద్రత, కార్యాచరణను పర్యవేక్షిస్తుంటారు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే వీరిని తొలగించినట్లు తెలుస్తోంది.కాగా, గత పది రోజులకు పైగా గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇండిగోలో సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ప్రతి రోజూ వందలాది విమానాలు రద్దు, ఆలస్యమయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. ఈ సంక్షోభం నేపథ్యంలో రంగంలోకి దిగిన డీజీసీఏ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సంక్షోభానికి పర్యవేక్షణలో లోపాలే కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసింది



## నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంతో కార్యక్రమాలు ముగుస్తాయని చెప్పారు.




## డివిజన్ల పునర్విభజన షురూ..

**మొదటి పేజీ తరువాయి**

ఎల్బీనగర్ సర్కిల్ లో ఇప్పటివరకు వనస్థలిపురం, హస్తినాపురం, చంపాపేట, లింగోజిగూడ డివిజన్లు ఉన్నాయి.సరూర్ నగర్ సర్కిల్ లో ఇప్పటివరకు కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం, సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్లు ఉన్నాయి. మూడు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లను పునర్విభజన చేసి, కొత్తగా ఎనిమిది డివిజన్లు ఏర్పాటు చేశారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని కొత్తపేట, చైతన్యపురి, గడ్డిఅన్నారం డివిజ న్లను యథావిధిగా ఉంచారు. నియోజకవర్గంలోని డివిజన్ల పునర్విభజనతో రాజకీయ పార్టీలో నూతనోత్తేజం కనిపిస్తుంది. సుమారు 40 వేల జనాభాకు ఒక డివిజన్ ఏర్పాటు చేస్తుండడంతో కొత్తవారికి రాజకీయ రంగ ప్రవేశం లభిస్తుంది. పాలన వికేంద్రీకరణ కావడంతో ప్రజలకు మౌలిక, కనీస సౌకర్యాలు, వసతులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు కొత్తగా రాజకీయ అవకాశాలు అందరికీ అందుబాటులోకి వస్తాయి.

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్

**మొదటి పేజీ తరువాయి**

ఏఐ వంటి రంగాలకు లక్షల కోట్ల పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని నివాస కేంద్రంగా, వ్యాపార - పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.భారత్ ఫ్యూచర్ సిటీ నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరు విభాగాలుగా నిర్మించనున్నారు. ముఖ్యమైన నిర్మాణ ప్రక్రియలో భాగంగా డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయించారు, వచ్చే ఫిబ్రవరి చివరిలో నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇక మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు మొదలవుతాయి.సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు ఈ 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీగా రూపొందించే లక్ష్యంతో.. నగరం అంతటా అర్బన్ ఫారెస్ట్‌లు, రెయిన్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో పరిశోధన, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఇక్కడ ఉంటాయి. ఈ నగరం సమగ్ర జీవన



కేంద్రంగా ఉండనుంది. ఇక్కడ 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు ఏర్పాటవుతాయి. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ వంతారతో వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, రేసింగ్ ట్రాక్‌లు వంటి వినోద, క్రీడా సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అద్భుతమైన మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలతో ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలవనుంది. సమ్మిట్ విజయం తర్వాత దేశంలో ఏ కొత్త నగరానికి దక్కని ప్రాముఖ్యత ఈ ప్రాజెక్ట్‌కు దక్కింది. ఇది తెలంగాణ విజన్2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.



## రేపటి వరకు నిశ్శబ్దత నియమాలు అమలు

### ప్రచారం చేపట్టడం పూర్తిగా నిషేధం
### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**దశ, కొమురం భీం:** జిల్లాలో జరుగనున్న రెండో విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా ఇవాళ సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 14 మధ్యాహ్నం 1 గంటల వరకు నిశ్శబ్ద కాలం అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందే నిశ్శబ్ద నియమాలు అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవధిలో సంబంధిత పోలింగ్ ప్రాంతాల్లో బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించడం, సినిమాలు, టీవీ, సోషల్ మీడియా సహా ఏ వేదికలోనైనా సంగీత, నాటక, వినోద కార్యక్రమాల రూపంలో ఎన్నికల ప్రచారం చేపట్టడం పూర్తిగా నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. నిశ్శబ్ద కాలం నిబంధనలు ఉల్లంఘిస్తే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించి, పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ధోత్రే తెలిపారు.